🌐 : www.aknu.edu.in
✉ : nannayavani@aknu.edu.in
▶ : nannayanewstv
f : Adikavi Nannaya University
☏ : 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు
ఉపకులపతి (FAC)

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 23 | 06-03-2023 | పుటలు : 4



మార్చి 8
అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు!!

- నన్నయవాణి




వసంతాగమనంలో
రంగుల హెూలీ!
మన నిత్య జీవితంలో
సమ్మోదాలకేళి!!

శుభాకాంక్షలతో.....

నన్నయవాణి.

## నన్నయలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

### హాజరైన వీసీ ప్రసాదరాజు, డా.వై.ఎస్.ఆర్.హెచ్. వీసీ జానకిరామ్








**28.02.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. మంగళవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్నయ వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు, డా.వై.ఎస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీ వీసీ డా.టి.జానకిరామ్ లు హాజరై నన్నయ విగ్రహానికి, సి.వి.రామన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రానికి సి.వి.రామన్ చేసిన కృషిని ప్రశంసించారు. గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బియింగ్ అనే అంశంపై 2023 సంవత్సరంలో జాతీయ సైన్స్‌డేను నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ప్రపంచ శ్రేయస్సుకు విజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. అబ్దుల్ కలామ్ వంటి మహనీయులు భారతదేశానికి సేవలందించారని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలు కలిసి పని చేయాలని చెప్పారు. కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంలో పట్టు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ టి.జానకిరామ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు విశ్వజనీన ఆలోచనలతో పని చేస్తాయని ఈ ఏడాది విశ్వ శ్రేయస్సు కోసం సైన్స్ అనే పేరుతో సైన్స్ డే నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలతో భారతదేశం విజ్ఞాన శాస్త్రంలో గట్టి పోటీని అందిస్తుందన్నారు. థింక్ ఔట్ ఆఫ్ బుక్స్ విద్యార్థులు వినూత్న ఆలోచనలతో శాస్త్ర రంగంలో ముందుకు సాగాలన్నారు. దేశంలోని ఏడు హార్టికల్చర్ యూనివర్సిటీలలో డా.వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ రెండవ స్థానంలో ఉందని అన్నారు. దేశంలోనే ప్రముఖ నర్సరీలు కడియం నర్సరీలని గుర్తుచేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్టికల్చర్ సెక్టర్ ద్వారా పౌష్టికాహారం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా సాగుతున్నాయన్నారు. డా.వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్సిటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాలను, ప్రగతి నివేధికను తెలియజేసారు. వివిధ సర్టిఫికెట్టు కోర్సులను హార్టీకల్చర్ యూనివర్సిటీ ద్వారా అందిస్తున్నామని ఆసక్తిగల విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ, జె.ఎన్.టి.యు.కె., ఎన్.ఐ.టి.తాడేపల్లిగూడెం, డా.వై.ఎస్.ఆర్.హర్టికల్చర్ యూనివర్సిటీలు కలిసి క్లస్టర్ గ్రూప్ గా పని చేస్తున్నాయన్నారు. హార్టకల్చర్ లోని శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగించుకుంటూ ప్రగతి పథంలో పయనిస్తున్నామన్నారు. మైక్రో ఇరిగేషన్ టెక్నాలజీ, నానో టెక్నాలజీ, డ్రోన్స్ ను ఉపయోగిస్తున్నామన్నారు. అబ్దుల్ కలామ్ వంటి మహనీయులను మాటలను స్ఫూర్తిగా తీసుకొని సైన్స్ టెంపర్ తో అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ డే ను చక్కగా నిర్వహించిన నిర్వహకులు అధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, కన్వీనర్ డా.కె.దీప్తి లను అభినందించారు. తరువాత నేషనల్ సైన్స్ సందర్భంగా యూనివర్సిటీలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతులను అందజేసారు. అనంతరం అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, సభాధ్యక్షులు ప్రిన్సిపాల్, డా.కె.రమణేశ్వరి, కన్వీనర్ డా.కె.దీప్తి, ఈసీ మెంబర్స్ ఆచార్య కె.శ్రీరమేష్, డా.బి.జగన్మోహనరెడ్డి, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, డీన్ ఆచార్య పి.సురేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉపకులపతి ఉవాచ

### యత్రనార్యస్తు పూజ్యంతే...!



ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు దయకలిగి ఉంటారు. ఆనాటికి, ఈనాటికి ఇది సత్యవచనం.సానుకూల భావం. స్త్రీలకు గౌరవం ఇవ్వటమే ప్రధానాంశం. మహిళా చైతన్యం, విజ్ఞానం సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన భవిష్యత్ తరాలకు ఒక పిలుపు. స్త్రీ పురుషుని కంటే చేతనావర్తంలో మిన్న అని శాస్త్రం చెబుతోంది. మహిళల చైతన్యం, మానసిక శక్తి సమాజానికి ఉపయోగపడాలి. తమ జీవితాలను మానవజాతికి, దేశ సౌభాగ్యానికి అంకితం చేసిన మహిమాన్విత మహిళలు చరిత్రలో ఎందరో ఉన్నారు. మహిళల అభివృద్ధి, ఉన్నతి సభ్య సమాజంలో నిత్యం గౌరవింపబడాలి. ప్రతిరోజు సమాజంలో మహిళా దినోత్సవమే కావాలి. అది భవిష్యత్ నిర్మాణానికి పునాది అవ్వాలని కోరుకుంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

- జి.వి.ఆర్. ప్రసాదరాజు

## మంచి మాట

"నా దృష్టిలో స్త్రీలు దుర్బలులు కారు. పురుషుల కన్నా స్త్రీలే ఉదార చరిత్రలు. నేటికిని వారే త్యాగమూర్తులు. విశ్వాసమూ, సౌజన్యము, రెండవ కంటి వారెరుగని బాధననుభవించుట, జ్ఞానము వారియందు మూర్తీభవించి ఉన్నవి"

- గాంధీజీ



## సంపాదకీయం



## స్త్రీ

ఇల్లంటే కేవలం గోడల నిర్మాణం కాదు. శాంతియుత వాతావరణమే నిజమైన ఇల్లు. అనురాగం, అంకితభావం ఇంట్లో కేంద్రీకృతమై ఉండాలి. గృహిణీ గృహముచ్యతే! స్వచ్ఛమైన ప్రేమతో మొత్తం కుటుంబాన్ని ఆవరించుకున్న స్త్రీ ఇంటికి కేంద్ర బిందువు. జీవితాల్లో క్రమశిక్షణ, సౌందర్యం లేనప్పుడు ఇంటిని విలువైన వస్తువులతో కళాత్మకంగా తీర్చిదిద్దడం అనవసరమైన పనే. అప్పుడు శాంతి కన్నా ఆందోళన ఎక్కువగా ఉంటుంది.

సౌందర్యం సారాంశం సామరస్యం. మన మనశ్శాంతి మన చేతుల్లో ఉంది. మన బలహీనతల్ని గుర్తించుకోకుండా ఇతరుల్లో తప్పుల్ని వెతకడం దేనికి. హృదయ వైశాల్యం పెరిగే కొద్దీ ఇల్లు విశ్వమవుతుంది. ఉదార చరితనాంతు వసుధైవ కుటుంబకమ్! ఈ మాట అందరికీ తెలిసిందే. ఉదార చరితులకు లోకమే కుటుంబమని. ఇంటిని శాంతి ధామం చేసే గుణాల పరిపూర్ణత స్త్రీ లోనే ఉంటుంది. సమాజం, సంస్కృతి – ఈ రెండిటి ప్రగతికి స్త్రీ ప్రధాన ఆధారం. విభిన్న సంస్కృతుల చరిత్రను చదివితే స్త్రీ సమాజానికి మూల కారణమని అర్థమవుతుంది.

సామాజిక మతరంగాల్లో పురుషులతో స్త్రీ సమానమైన పాత్రను కలిగి ఉందని ఋగ్వేదం వర్ణించింది. స్త్రీని మనదేశం ఒక గమ్యం ఉన్న వ్యక్తిగానే దర్శించింది. ఆధునిక భారతదేశంలో స్త్రీల ఆశయాన్ని గమనిస్తే అభివృద్ధి చెందిన మేధావికాసాన్ని సముపార్జించుకోవటంలో, సాంఘిక వృత్తులను చేపట్టటంలో, విద్యా ఉద్యోగ రంగాల్లో ప్రగతి సాధించటంలో పురుషుణ్ణి పోటీగా భావించటం లేదు. తమ స్నేహితునిగా భావిస్తున్నారు. అతన్ని శ్రేయోభిలాషిగా, విలువైన వ్యక్తిగా గుర్తిస్తున్నారు.

పురుషుడు కూడా తన భార్యలో గొప్ప ఆదర్శాన్ని కోరుకుంటున్నారు. తమ మీద ఆధారపడటాన్ని కానీ ఒక భోగ వస్తువుగా కానీ భార్యని కోరుకోవడం లేదు. విజ్ఞాన వివేకాల్లో, విశేషమైన వ్యక్తిత్వంలో, సామాజిక స్పందనలో సమానురాలిగా, తనను మించిన వ్యక్తిగా ఉండాలని కోరుకుంటున్నారు. తన కష్టసుఖాల్ని, బరువు బాధ్యతల్ని పంచుకునే శక్తి, ఉద్దేశమూ ఉన్న మిత్రురాలు అవ్వాలని ఆశిస్తున్నారు.

స్త్రీపురుషుల వికాసానికి వివాహ ప్రక్రియ ఒక ఆలంబన. భార్య తల్లిగా పరిణామాన్ని చెందుతుంది. అదే మాతృత్వం. భార్యగా అడగటాన్ని, తల్లిగా ఇవ్వటాన్ని కర్తవ్యంగా భావించి ఆమె ఉన్నతురాలవుతుంది. భార్యాత్వం నుంచి ఆదర్శ మాతృమూర్తిగా పరిణామం చెందుతుంది. ఆమె నిస్వార్థ ప్రేమానురాగాల వల్లే ఆ ఔన్నత్యం కలిగింది.విద్యావతియై తన విలువలను గుర్తించి సమాజాభివృద్ధికి, శాంతికి తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుంది. కుటుంబాన్ని నైతికంగా తీర్చిదిద్దుకుంటుంది.

మన సామాజిక శాస్త్రాలు ఇంటిని ఆశ్రమంగా, నైతిక ఆధ్యాత్మిక స్థలంగా వర్ణించాయి. దానికి యజమానురాలు ఇల్లాలే. మన సంస్కృతి స్త్రీలకు వారసత్వంగా ఎన్నో మంచి గుణాలను, సున్నితమైన భావాలను అందించింది. విదేశీ మహిళలు మన స్త్రీల ముఖాల్లో ప్రశాంతతను, కళాత్మకంగా కట్టుకునే వస్త్రాలను మెచ్చుకుంటూ అసూయపడుతుంటారట కూడా. ఇవాళ మన దేశంలో ఏదైనా కార్యాలయం, వ్యవస్థ బాగా పనిచేస్తుందంటే అందులో ఎక్కువ మంది మహిళలు పనిచేస్తున్నారనే అర్థం కూడా స్థిరపడింది. ఈ నిర్వచనం బాధ్యతాయుతమైన స్త్రీ దక్షతకు నిదర్శనం. అది వారికి ఈ సమాజం అందించే గొప్ప నీరాజనం. అనుక్షణం కుటుంబం కోసం నిస్వార్థంగా మసలే మాతృత్వమే ఈ దేశ సౌభాగ్యం!

యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః!

**(అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!!)**

# నన్నయలో మేనేజ్మెంట్ కార్యశాల

**04.03.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఒకరోజు కార్యశాల(వర్క్ షాప్)ను నిర్వహించారు. వాణజ్యం, నిర్వహణ మరియు మానవీయ శాస్త్ర పరిశోధన పద్ధతి అనే అంశంపై యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విభాగానికి చెందిన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు వలన పరిశోధనలు బాగా జరగుతాయని, కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. రీసోర్స్ పర్సన్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య బి.రాజశేఖర్ మాట్లాడుతూ పరిశోధన అనేది మానవ అనుభవంలో అతి ముఖ్యమని, సాంఘిక శాస్త్ర పరిశోధన అనేది మానవ సమాజంలో సామాజిక సంఘటనలను వెలికితీయడానికి దోహదపడుతుందన్నారు. పరిశోధన అనేది నిరంతర ప్రక్రియ అని, పిహెచ్.డి తరువాతే అసలైన పరిశోధన మొదలవుతుందన్నారు. పరిశోధన విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు డా.ఎన్.ఉదయ భాస్కర్, డా.పి.ఉమమహేశ్వరిదేవి, డా.ఎం.రమేష్, డా.జె.రవిశంకర్, డా.ఐ.ఎస్.ఎన్.రాజు, డా.రాజేంద్రప్రసాద్, డా.ఎస్.శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.



రిసోర్స్ పర్సన్ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# నర్సాపురంలో ఘనంగా జాతీయ సమైక్యతా శిబిరం




గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ హైదరాబాద్ మరియు శ్రీ వై ఎన్ కాలేజ్, నర్సాపురం సంయుక్తంగా జాతీయ సమైక్యత శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాల అనుబంధం కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పి.వో లు హాజరై వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ ఎం. రామకృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా.ఏపీవి అప్పారావు తో పాటు స్థానిక ప్రముఖులు మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, డా. ఎం.గోపాలకృష్ణ, ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు.

# నన్నయలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ప్రోగ్రామ్

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ప్రోగ్రామ్ ను వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు ప్రారంభించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు నాందీ ఫౌండేషన్ సౌజన్యంతో మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 4వ తేదీ వరకూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగింది. పీజీ, బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులంతా ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో ప్రధానంగా లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్, ఎంప్లాయిబులిటీ స్కిల్స్ వంటి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని ఇంటర్వ్యూలను సమర్థవంతంగా అర్హత సాధించడానికి కంపెనీలలో ఉద్యోగాలను పొందడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 150 అబ్బాయిలు, 300 మంది అమ్మాయిలు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఆచార్య పి.సురేష్ వర్మ, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.బి.జగన్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న వీసీ జివిఆర్. ప్రసాదరాజు

# ఎన్.ఐ.టిలో అకడమిక్ సందర్శన

ఆదికవి నన్నయ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని సైన్స్ మరియు హ్యూమానిటీస్ విభాగం ఎన్.ఐ.టి తాడేపల్లిగూడెంలోని ఈఈఈ డిపార్ట్మెంట్ ఎలక్ట్రికల్ మెషినరీ లాబొరేటరీని సందర్శించారు. మొదటి సెమిస్టర్‌లో ప్రాథమిక ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లో భాగంగా మొదటి సంవత్సరం ఈసీఈ, ఈఐఈ విద్యార్థుల కోసం ఈ సందర్శన జరిగింది. ఈ విద్యా సందర్శనలో 36 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎలక్ట్రికల్ మెషినరీ ల్యాబ్ వివరాలు డాక్టర్ వి. సందీప్ తెలియజేశారు. డిసి మోటార్ ఆపరేటింగ్, ఎసి మోటార్లు, ఓసి మరియు ఎస్సీ పరీక్షలు మరియు



ట్రాన్స్‌ఫార్మర్లు మరియు సింక్రోనస్ మోటార్లు మరియు సింగిల్ ఫేజ్ త్రీ ఫేజ్ మోటార్లు మరియు దాని సంబంధిత ఎలక్ట్రికల్ కాంపోనెంట్‌ల వర్కింగ్ మెకానిజం వంటి వివిధ ఎలక్ట్రికల్ యంత్రాల యొక్క పని మరియు నిర్వహణ సూత్రాలను విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ల్యాబ్‌లోని రీసెర్చ్ స్కాలర్‌లు మరియు ఇతర సాంకేతిక సిబ్బందితో కూడా సంభాషించారు. ఎన్ఐటి ని సందర్శించడానికి అవసరమైన అన్ని అనుమతులను అందించినందుకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి. అశోక్, ప్రిన్సిపాల్, డా. పెర్సిస్ మరియు విభాగం కోర్సు-ఆర్డినేటర్ డా. కీర్తిమరిటా, డా.డి.కిషోర్ లకు సాయి మేఘన అభినందనలు తెలియజేశారు.



ఫిష్ వెల్ఫేర్ టెక్నాలజీ ట్రైనింగ్ ను ప్రారంభించిన వీసీ

# ఫిష్ వెల్ఫేర్ టెక్నాలజీ ట్రైనింగ్‌ను ప్రారంభించిన వీసీ

**28.02.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ ఆక్వాకల్చర్ మరియు ఫిష్ వెల్ఫేర్ ఇనిషియేటీవ్ ఇండియ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో "భారతీయ మేజర్ కార్ప్స్ లో సంక్షేమ అవసరాలు అధ్యయనంతో కార్యాచరణ ప్రణాళిక అమలు" అనే కార్యక్రమంలో ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను వీసీ ఆచార్య జి.వి.ఆర్. ప్రసాదరాజు, వీసీ ఆచార్య టి.జానకీరామ్ ప్రారంభించారు. యూనివర్సిటీలోని కొలను వద్ద జరిగిన ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సంబంధించిన వివరాలను వీసీ తెలియజేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేపల మెరుగైన జీవనానికి ఫిష్ వెల్ఫేర్ ఇనిషియేటీవ్ ఇండియ ఫౌండేషన్ పని చేస్తుందని అన్నారు. వెల్ఫేర్ కు సంబంధించిన కొత్త టెక్నిక్స్ రైతులకు నేర్పిస్తారని చెప్పారు. గతంలో యూనివర్సిటీ, ఫిష్ వెల్ఫేర్ ఇనిషియేటీవ్ ఇండియ ఫౌండేషన్ మధ్య కుదిరిన ఎంవోయు ఆధారంగా యూనివర్సిటీలో ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆక్వాకల్చర్ కు సంబంధించి యూనివర్సిటీలో కొత్త రిసెర్చ్ ప్రారంభించి విద్యార్థులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని చెప్పారు. ఆక్వా విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించి సర్టిఫికెట్టులను అందిస్తారని చెప్పారు. దీనితో విద్యార్థులు ఆక్వాకల్చర్ రంగంలో సొంతంగా బిజినెస్ చేసుకోవడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, ఫిష్ వెల్ఫేర్ ఇనిషియేటీవ్ ఇండియ ఫౌండేషన్ డైరెక్టర్ థామస్ విలింగ్టన్, పట్నర్షిప్ మేనేజర్ మనీష్, మేనేజింగ్ డైరెక్టర్ పి.కార్తిక్ విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహిళల క్రీడాపోటీలను ప్రారంభించిన రిజిస్ట్రార్

**03.03.23 (మీడియాసెల్)**



పరుగుపందాలను ప్రారంభించిన రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్ ఎంపవర్మెంట్ డెవలప్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా యూనివర్సిటీలోని ఉమెన్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ మరియు విద్యార్థినిలకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ ఈ పోటీలను ప్రారంభించి వివరాలను తెలియజేసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్ ఎంపవర్మెంట్ డెవలప్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పోటీలలో విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని మహిళా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. పరుగుపందాలు, రేస్ వాగింక్, క్రికెట్, త్రో బాల్ వంటి పోటీలను యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగ సహకారంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీలలో విజేతలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజున బహుమతులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, డా.కె.నూకరత్నం, డా.పి.ఉమమహేశ్వరి,ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు డా.కె.బాలసత్యనారాయణ, పాల్గొన్నారు.

# నన్నయలో పీజీ డిప్లొమా చైల్డ్ సైకాలజీకి దరఖాస్తుల ఆహ్వానం

**రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడోలెసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ పీజీ డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నామని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ తెలిపారు. యూనివర్సిటీలో బుధవారం దీనికి సంబంధించిన వివరాలను రిజిస్ట్రార్ తెలియజేసారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్టమెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడోలెసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏడాది కాలపరిమితితో 40 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిర్వహణలో పీజీ డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. ఏదైన డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పీజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 2వ తేదీ నుండి 17వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ 0883-256611 / 7093008477 నెంబర్లును సంప్రదించవచ్చు.

# ఉన్నత్ భారత్ అభియాన్ పథకం అవగాహన



మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్ పథకం కింద తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలోని పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మూడు వేర్వేరు కార్యకలాపాలు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 3.30 వరకు నిర్వహించబడతాయి, అవి టీనేజ్ సమస్యలు మరియు దాని పరిష్కారాలు, విభిన్న మానసిక కార్యకలాపాలపై పోటీలు మరియు శారీరక శ్రమతో కూడిన క్రీడలు. ముగ్గురు అధ్యాపకులు కోర్సు కోఆర్డినేటర్ బి.లక్ష్మి,డా.కె. దుర్గారావు, కె.శ్రీ హర్షరెడ్డి, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్, టీనేజ్ సమస్యలు మరియు విద్యలో సవాళ్లు, ప్రవర్తనా మార్పులు, ఒత్తిడి, సోషల్ మీడియా మరియు మొబైల్ వంటి వాటి పరిష్కారాలను ప్రస్తావించారు. ఫోన్ వినియోగం, స్నేహితుల ప్రభావం మొదలైనవి. విద్యార్థులను ప్రోత్సహించేందుకు, ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని తృతీయ బి. టెక్ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో క్విజ్, డ్రాయింగ్, సుడోకు పజిల్ మొదలైన పాఠ్యేతర కార్యకలాపాలను నిర్వహించి, విజేతలు మరియు రన్నర్‌లకు బహుమతులు అందించారు. మధ్యాహ్న భోజన సెషన్ అనంతరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లోని బి.టెక్ మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మరియు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గ్రౌండ్‌లో వేర్వేరు ఆటలు ఆడారు. మొత్తం ప్రోగ్రామ్‌ను డా. వి. పెర్సిస్, ప్రిన్సిపాల్, ఎకెఎన్‌యుఇసి మరియు కోఆర్డినేటర్, యుబిఎ స్పాన్సర్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలోని పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన అనుమతులు అందించిన స్కూల్ హెడ్ మాస్టర్ ఎ. అప్పారావుకు మెకానికల్ డిపార్ట్‌మెంట్ కోర్స్ కోఆర్డినేటర్ బి.లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# సుశాంత్‌కు అభినందనలు





ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఎక్కువ ఆర్టికల్స్ వ్రాసిన సుశాంత్ ను రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ సన్మానించి, అభినందించారు. విశ్వవిద్యాలయ అంతర్గత సమాచార సంచికను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక రచనలను నన్నయవాణి ద్వారా ప్రచురించుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహన్ రెడ్డి, ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, అధ్యాపకులు డా.గోపాలకృష్ణ డా.వరహాలు దొర తదితరులు పాల్గొన్నారు.





# సత్యశ్రీకి అభినందనలు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పూర్వ విద్యార్థిని వై.సత్యశ్రీ రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను అందంగా చిత్రీకరించి విభాగానికి బహుకరించిన సత్యశ్రీ కి అభినందనలు తెలియజేశారు.










# సమాజంలో స్త్రీ పాత్ర




సమాజంలో అన్ని మారుతున్నప్పటికీ మహిళలు పట్ల మన ఆలోచన ధోరణి మాత్రం మారడం లేదు "యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అనే గొప్పఆర్యోక్తి కలదు. కానీ అది ఆచరణలో లేదు .నేటి సమాజంలో స్త్రీ అన్ని రంగాల్లోనూ రాణిస్తూ దేశ అభివృద్ధి పదం వైపు పరుగులు తీస్తూ ఆటు కుటుంబ వ్యవహారాలను చక్కదిద్దుతుంది. కుటుంబంలో అందరికీ కావాల్సిన అక్షయపాత్ర అమ్మ చేతిలో ఉంటుంది.

నాటి కాలంలో స్త్రీ ఇంటికి మాత్రమే పరిమితమైనది. బ్రిటిష్ వారు వచ్చిన తర్వాత స్త్రీలలో ఎన్నో మార్పులు సంభవించాయి. బ్రిటిష్ వారు భారతీయులను అనేక రకాలుగా హింసించిటం వలన స్త్రీలలో కూడా స్వాతంత్రోద్యమం మొదలయింది. ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహారాణులు బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించారు. శృతికృపాలనీ, పండిట్ విజయలక్ష్మి ,దుర్గాబాయి దేశ్ముఖ్, కమలా నెహ్రూ,కస్తూర్బా గాంధీ, ఫాతిమాబీబీ, బాల ఇందిర వంటివారు నేటి యువతులకు ఆదర్శం.

**సావిత్రిబాయి పూలే :** నాడు భారతదేశంలోని స్త్రీలకు, స్వేచ్ఛ , గౌరవం సమానత్వం, లేని రోజుల్లో విద్య నేర్చుకుని ఆ విద్యను పదిమందికి నేర్పించి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని, స్త్రీలు చదవగలరు, రాయగలరు, పోరాటం చేయగలరు అని నిరూపించిన దార్శనికురాలు సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయికి ఏ సభ్య సమాజం సంకెళ్ళు విధించిందో ఆ సంకెళ్ళు తెంపి, స్త్రీల విద్య కోసం, హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం, నిరంతర ఉద్యమించింది. స్త్రీలకు విద్య ఎందుకు? అని హేళన చేసిన వారికి సరైన బుద్ధి చెప్పింది సావిత్రిబాయి పూలే ఎన్నో స్నేహ కార్యక్రమాల్లో పాల్గొంటూ స్త్రీలకు ఆదర్శంగా నిలిచింది. స్వతంత్రం రాని రోజుల్లోనే కులాధిపత్యాలు ఏలే రోజుల్లోనే, స్త్రీల కోసం సమానత్వం కొరకు, ప్రజల సేవకై ప్రాణాలు నిలిపిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే నేటి యువతకు ఎంతో ఉన్నత ఆదర్శమూర్తి.

**సరోజినీ నాయుడు :** ఈమె ప్రముఖ కవయిత్రి, రచయిత, స్వాతంత్ర్య సమరయోధురాలు కాంగ్రెస్ పార్టీకి మహిళ అధ్యక్షురాలు అయిన గౌరవం ఆమెది. స్వతంత్ర భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ ఆమె. ఒకవైపు కవిత్రిగా, మరోవైపు మహిళా హక్కుల కోసం ఉద్యమించిన నాయకురాలిగా, స్వాతంత్ర పోరాటంలో ప్రముఖురాలిగా సరోజినీ దేవి తన బహుముఖ ప్రజ్ఞా ప్రదర్శించారు.
ఆమె ఒక మాటకారి, హాస్య ప్రియత్వం, రాజకీయ అనుభవం ఎటువంటి వారినైనా సన్మార్గంలోకి తీసుకునివెళ్ళగలరు.

తనలో ఉన్న సమ్మిళితమైన వివిధ ప్రజ్ఞలను బయటకు తీసి ఎందకో ఒక గొప్ప స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నేటి యువతకు ఎంతో ఉన్నత ఆదర్శ స్త్రీ మూర్తిగా నిలిచింది. నేటి ఆధునిక కాలంలో స్త్రీలకు, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం లభిస్తున్నాయి అని భ్రమలో ఉంటున్న సమాజానికి ఆనాటి స్త్రీ మూర్తులు చేసిన నిరంతర పోరాటం, కృషి, త్యాగ ఫలితమే నని. ఈనాడు మగువ అగ్రస్థాయికి చేరడానికి వారి ఎందరో కృషి, అయినా ఈ నాటికి పూర్తి సమానత్వం ఇంకా దొరకనే లేదు. ఎక్కడ చూసినా స్త్రీ తక్కువగా చూడబడుతుంది. ఉదాహరణకు చట్టసభల్లో స్త్రీకి 30% చోటు ఉన్న దానిని ఎవరూ కూడా మనుగడలో ఉంచడం లేదు. నేడు కూడా ఎందరో మహిళలు భవిష్యత్తుకు ఉదాహరణగా నిలిచినప్పటికీ స్త్రీ ఇంకా సమానత్వానికి, గౌరవానికి చోటు చేసుకుంటుంది.

నేటి మహిళలు, అన్ని రంగాలలో పురుషులతో పాటు సమాన అవకాశాలు, సమాన వేతనం పొందినప్పుడే దేశం ఆర్థికాభివృద్ధి సాధించగలదని నేను భావిస్తున్నాను.

- వై.సత్యశ్రీ (పూర్వ విద్యార్థి)
కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.